క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

చిట్యాల: నార్కట్‌పల్లి, కట్టంగూర్, చిట్యాల జెడ్పీహెచ్‌ఎస్‌లలో విద్యార్థులకు ఐఐటీ విద్య బోధించేందుకు ట్యూటర్స్ నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చిట్యాల ఎంఈఓ పానుగోతు సైదానాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరు నుంచి తొమ్మిది తరగతుల ఇంగ్లిష్ మీడియం విద్యార్థులకు బోధన చేయాల్సి ఉంటుందన్నారు. మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులపై ఉదయం 7 గంటల 30 నిమిషాల నుంచి 8 గంటల 30 నిమిషాల వరకు లేదా సాయంత్రం 4 గంటల 30 నిమిషాల నుంచి 5 గంటల 30 నిమిషాల వరకు తరగతులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 7వ తేదీన నార్కట్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో డెమో కం ఇంటర్వ్యూ నిర్వహిస్తారని పేర్కొన్నారు. వివరాలకు 9493484768, 9441331489, 9494352164 నంబర్లలో సంప్రదించాలన్నారు.

పెరిక గోపాల్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిశోర్

నల్లగొండ టౌన్: కాంగ్రెస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు పెరిక గోపాల్ వర్ధంతిని మహనీయుల ఆశయ సాధన సేవా సంఘం ఆధ్వర్యంలో నల్లగొండలో బుధవారం నిర్వహించారు. పెరిక గోపాల్, రాజరత్నం విగ్రహాలకు వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, కిశోర్.. పెరిక గోపాల్ కుమారులు వివిధ సంఘాల, పార్టీల నాయకులు పెరిక ఉమామహేశ్వర్‌రాజ్, పెరిక కరణ్ జయరాజ్, పెరిక వినాయకరాజ్, కత్తుల జగన్‌కుమార్, కత్తుల తులసి దాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీఓగా వీరబాబు

కనగల్: కనగల్ కార్యదర్శి ఎం.వీరబాబు బుధవారం ఇన్‌చార్జ్ ఎంపీఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జీపీ కార్యదర్శులు ఆయనకు శాలువాలు కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కే.సుమలత, కార్యదర్శులు ఎండీ ఖాసీం, సుంకిరెడ్డి నర్సిరెడ్డి, వేమిరెడ్డి రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

గట్టుప్పల్ ఎంపీడీఓగా వసంతలక్ష్మి



గట్టుప్పల్ : గట్టుప్పల్ మండల ఎంపీడీఓగా వసంతలక్ష్మి బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా పనిచేస్తున్న మాధవరెడ్డి చండూర్ ఎంపీఓగా వెళ్లారు. మేడ్చల్ జిల్లా మేడ్చల్ మండల ఎంపీడీఓగా పనిచేస్తున్న వసంతలక్ష్మి ఇక్కడికి బదిలీపై వచ్చారు.

నేత్రదానం

నకిరేకల్ : పట్టణానికి చెందిన దోసపాటి లక్ష్మమ్మ బుధవారం మృతిచెందింది. నేత్రదానంపై అవగాహన ఉన్న ఆమె కుమారులు దోసపాటి శ్రీను, నరేందర్ స్థానిక వాసవి కపుల్స్ క్లబ్ వారి సహకారంతో తమ తల్లి నేత్రాలను దానం చేసి నల్లగొండ లయన్స్ క్లబ్ చారిటబల్ ట్రస్ట ఐ డొనేషన్ సెంటర్‌కు అందించారు. కార్యక్రమంలో కపుల్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్రీకాకోళ్ల వెంకన్న, డిస్టిక్ ప్రోగాం కోఆర్డినేటర్ శివకోటి ఆంజనేయులు, రాచకొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ వాసికి కీర్తి పురస్కారం



పురస్కారం అందుకుంటున్న మల్లికార్జునచారి

రామగిరి (నల్లగొండ): నల్లగొండ పట్టణానికి చెందిన కవి డాక్టర్ చింతోజు మల్లికార్జునచారికి తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం అందజేసింది. తెలుగు సాహిత్యానికి విశిష్ట సేవలు అందించినందుకు మల్లికార్జునచారి తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి వెలుదండ నిత్యానందరావు చేతుల మీదుగా బుధవారం హైదరాబాద్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో పురస్కారం అందజేశారు.

'అక్రమాలు చేస్తే డీలర్‌షిప్ రద్దుచేస్తాం'

నాంపల్లి: ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు పాల్పడితే డీలర్ షిప్ రద్దు కు సిఫారసు చేస్తానని పౌర సరఫరా శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ అన్నారు. బుధవారం ఆయన నాంపల్లిలో విలేకరులతో మాట్లాడారు.

విశ్వకర్మ యజ్ఞ పోస్టర్ ఆవిష్కరణ

నల్లగొండ టౌన్: ఈ నెల 17న నిర్వహించనున్న విశ్వకర్మ జయంతిని విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం నల్లగొండలోని విశ్వబ్రాహ్మణ విద్యార్థి వసతి గృహంలో సంఘం నాయకులు విశ్వకర్మ యజ్ఞ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కూరెళ్ల వెంకటేశ్వర్లు, కాసోజు శంకరాచారి, కాసోజు విశ్వనాథం, కొల్లోజు సత్యనారాయణ పాల్గొన్నారు.

మందులు లేవు.. వైద్యుడు రాడు !

- వారంలో ఒక్కరోజు మాత్రమే పశు వైద్యుడు హాజరు
- ఏళ్లుగా అందని మందులు
- ప్రైవేట్ వైద్యం వైపే రైతుల చూపు

గట్టుప్పల్ : మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో మూగ జీవాలకు వైద్యం సక్రమంగా అందడం లేదు. పశు వైద్యుడి నిర్లక్ష్యం.. మందుల సరఫరాలో అలస్యం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా రైతులు ప్రైవేట్ వైద్యం వైపే మొగ్గు చూపి ఆర్థికంగా నష్టపోతున్నారు. వైద్యశాలకు వైద్యుడు వారంలో ఒక్కరోజు మాత్రమే వచ్చి పోతుండడం, వైద్యం కోసం పశువులను తీసుకొచ్చే రైతులకు మందులు లేవని సిబ్బంది సమాధానం చెబుతుండడంతో రైతులు పక్క గ్రామాలకు తమ జీవాలను ప్రైవేట్ వైద్యం కోసం తీసుకెళ్తున్నారు.



గట్టుప్పల్ పశు వైద్యశాల

రైతులకు ఆర్థిక భారం

గొర్రెలు, మేకలకు తరుచుగా అందించే నట్టల నివారణ మందులు లేక సుమారు రెండు సంవత్సరాలు కావొస్తోంది. మూతి వాపు మందులు ఉన్నా సమయానికి రాకపోవడంతో రైతులు బయట కొనుగోలు చేసి ప్రైవేట్ వైద్యులతో వైద్యం చేయించుకుంటున్నారు. యాంటీబయాటిక్ మందులు కొన్ని నెలలుగా అందుబాటులో లేక రైతులు పట్టణ ప్రాంతాల్లో అధిక ధరలకు కొనుగోలు చేసి జీవాలకు అందజేసుకుంటున్నారు. నొప్పుల ఇంజక్షన్స్, ఎదకు వచ్చిన గేదెలకు ఇంజక్షన్స్ లేకపోవడంతో రైతులు ఇతర ప్రాంతాలకు ఆటోల్లో గేదెలను తీసుకెళ్లి వైద్యం చేయించుకుని రావడంతో ఖర్చుల భారం పెరుగుతోంది.

గట్టుప్పల్ మండలం వ్యాప్తంగా ...

గట్టుప్పల్ మండలంలో మూగ జీవాల వివరాలు ఇలా ఉన్నాయి. గట్టుప్పల్‌లో గొర్రెలు, మేకలు 2000, తెల్ల పశువులు 150 ఉన్నాయి. తేరట్‌పల్లిలో గొర్రెలు, మేకలు 2500, తెల్ల పశువులు 300, వెల్మకన్నెలో గొర్రెలు, మేకలు 2100, తెల్ల పశువులు 300, అంతంపేట గ్రామంలో గొర్రెలు, మేకలు 600, తెల్ల పశువులు 100 , నామాపురంలో గొర్రెలు, మేకలు 600, తెల్ల పశువులు 100 ఉన్నాయి.

పశువులను పెంచడం భారంగా మారింది



పశు వైద్యుడు విధులకు సరిగ్గా రావడం లేదు. పశువులను వైద్యం కోసం ఆస్పత్రికి తీసుకెళ్తే మందులు లేవు, బయట తెచ్చుకోమని సిబ్బంది చెబుతున్నారు. తప్పని పరిస్థితుల్లో ఇతర ప్రాంతాల్లో మందులు కొనుగోలు చేసి ప్రైవేట్ వైద్యులతో వైద్యం చేయించుకుంటున్నాం. పాడి పశువులను పెంచడం భారంగా మారింది.

–మాదగాని ఆంజనేయులు, గట్టుప్పల్

మందులు బయట కొనుగోలు చేస్తున్నాం



నాకు 50కి పైగా గొర్రెలు ఉన్నాయి. ప్రభుత్వ వైద్యశాలలో వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేట్ వైద్యం చేయించుకుంటున్నాం. ఇప్పటికే నట్టల నివారణ మందు, మూతివాపు మందులు బయట కొనుగోలు చేసి గొర్లకు వేయించా. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలి.

– బొడిష మల్లేశం, గట్టుప్పల్

వైద్యుడు అందుబాటులో ఉండడం లేదు



పశు వైద్యశాలలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలి. మేకలకు, గొర్లకు వ్యాధులు వస్తే ఆస్పత్రి సిబ్బంది మందులు లేవని చెబున్నారు. వైద్యులు అందుబాటులో ఉండడం లేదు. మందులు లేవని, వైద్యులు ఉండరని రైతులు తమ పశువులను ఆస్పత్రికి తీసుకురావడం లేదు. ప్రైవేట్ వైద్యం చేయించుకుంటున్నాం.

– నల్లవెల్లి మల్లేశం, గట్టుప్పల్

విద్యార్థులు క్రీడా పోటీల్లో రాణించాలి



తిప్పర్తి : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీఓ సుధాకర్



చండూరు : బహుమతులు అందిస్తున్న ఎంఈఓ సుధాకర్‌రెడ్డి

కట్టంగూర్: విద్యార్థులు చదువుతోపాటు క్రీడా పోటీల్లో రాణించాలని కట్టంగూర్ ఎంఈఓ అంబటి అంజయ్య అన్నారు. కట్టంగూర మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్ -14, 17 బాలుర, బాలికల మండల స్థాయి క్రీడా పోటీలను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. మండలస్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారిని నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేస్తామని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు కట్టంగూర్ లయన్స్ క్లబ్ వారి సహకారంతో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండల ఎస్జీఎఫ్‌లు ఎస్.శేఖర్‌రెడ్డి, టి.శ్రీనివాస్, క్లబ్ ప్రతినిధులు చంద్రశేఖర్, శంభు లింగారెడ్డి, రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, వినోద్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తిప్పర్తి : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండలస్థాయి క్రీడా పోటీలను తిప్పర్తి ఎంపీడీఓ సుధాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నర్సింహనాయక్ మాట్లాడుతూ మండలం నుంచి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ జట్లను ఎంపిక చేశామని తెలిపారు. ఎంపికై న క్రీడాకారులు ప్రథమంగా నియోజకవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారని, అనంతరం జిల్లాస్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరుణశ్రీ, యాదగిరి, వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు, సురేందర్‌రెడ్డి, లెనిన్, అనురాధ, రమ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

మర్రిగూడ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని మాజీ జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జెడ్పీహైస్కూల్‌లో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రీడా పోటీల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం విజేతలకు తన సొంత ఖర్చులతో బహుమతులు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు, పందుల పాండుగౌడ్, మాజీ మోడల్ స్కూల్ చైర్మన్ కృష్ణ, జావెద్, మాదగోని లింగయ్య, ప్రధానోపాధ్యాయులు రూప్‌సింగ్, పీడీ వేదావతి పాల్గొన్నారు.

ముగిసిన ఆటల పోటీలు

చండూరు : చండూరు జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన అండర్-14,అండర్-17 కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఆటల పోటీలు బుధవారం ముగిశాయి. గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ సుధాకర్‌రెడ్డి బహుమతులు అందజేశారు. అనంతరం స్పాన్సర్ రమేష్‌ను సన్మానించారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

చిట్యాల: మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన కాసనగోని సునిత భర్త కిషన్‌గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆమెతో కలిసి చదువుకున్న 2006-07 ఎస్‌ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థులు సునిత కుటుంబానికి చేయూతనందించేందుకు ముందుకు వచ్చారు. వారంతా కలిసి సేకరించిన రూ.50 వేలను సునితకు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో బండారు లింగారెడ్డి, అంతటి రవి, మహేష్, సురేష్, లింగస్వామి, గణేశ్, నర్సింహ, రమేష్, అశోక్, మహిపాల్‌రెడ్డి, సంతోష, స్వాతి, అనిత, అర్చన, సంధ్య, హేమలత తదితరులు పాల్గొన్నారు.

ప్రీమియం చిక్ ఫీడ్స్ సంస్థ ఆధ్వర్యంలో..

చిట్యాల పట్టణ కేంద్రంలోని ప్రీమియం చిక్ ఫీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థలో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న మునుగోడు మండలం ఊకొండి గ్రామానికి చెందిన బింగి మత్స్యగిరి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆ సంస్థ ఉద్యోగులు ముందుకువచ్చారు. వారంతా కలిసి తమ ఒకరోజు వేతనం రూ.1,57,167 విలువ గల చెక్కును బుధవారం మత్స్యగిరి తండ్రి యాదయ్యకు అందజేశారు. కార్యక్రమంలో ఆ సంస్థ రీజనల్ మేనేజర్ జ్ఞానశేఖర్, డాక్టర్ అజయ్, సామ్రాట్, చిట్యాల బ్రాంచ్ మేనేజర్ శ్రీశైలం, అకౌంటెంట్ అశోక్‌కుమార్, సూపర్‌వైజర్ శ్రీశైలం పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు చేయూత

నకిరేకల్ : నకిరేకల్‌కు చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు తల్లిదండ్రులు లేని రెండు నిరుపేద కుటుంబాలకు బుదవారం సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. శాలిగౌరారం మండలం వల్లాలకు చెందిన ధీరజ్ మానసిక వికలాంగుడు. ఇతడికి తల్లిదండ్రులు లేరు. అమ్మమ్మ ఉప్పమ్మ అతడిని సాకుతోంది. వీరికి 25 కేజీల బియ్యం, మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, రూ.5వేలు నగదు సహాయం అందజేశారు. అదేవిధంగా నల్లగొండ మండలం దండంపల్లికి చెందిన సహస్ర, సాత్విక్ చిన్నారులకు తల్లిదండ్రులు లేరు. నానమ్మ మల్లమ్మ వారిని చూసుకుంటోంది. వీరికి 75 కేజీల బియ్యం, మూడు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు, రూ.5 వేలు నగదు సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మాదేవర నరేష్, కర్నాటి నరేష్, గుండు విక్రమ్, షేక్ ఆసీఫ్, హరిప్రసాద్, ప్రవీణ్, నాగయ్య, నాని, సుంకు సతీష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



చిట్యాల : స్నేహితురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

నల్లగొండ టూటౌన్ : రైతాంగానికి యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర నాయకుడు పిల్లి రామరాజుయాదవ్ ఆరోపించారు. యూరియా కోసం బుధవారం నల్లగొండ పట్టణంలోని డీవీకే రోడ్డులో రైతులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు ఇద్దరు మంత్రులు ఉన్నా రైతులకు తగినంత యూరియా సరఫరా చేయలేదన్నారు. యూరియా కోసం రోజుల తరబడి ఎరువులు దుకాణాల చుట్టూ తిరుగుతున్నా ఒక్క బస్తా దొరకడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు వచ్చి రాస్తారోకో విరమింపజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు పోతెపాక సాంబయ్య, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం : యూరియా కోసం రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఉదయం నుంచే పీఏసీఎస్ కేంద్రాల వద్ద రైతులు యూరియా కోసం బారులుదీరుతున్నారు. అయినప్పటికీ యూరియా అందడం లేదు. శాలిగౌరారం పీఏసీఎస్ వద్దకు యూరియా వస్తుందని తెలుసుకున్న మండలంలోని పలు గ్రామాల రైతులు అధిక సంఖ్యలో వచ్చి బారులుదీరారు. మండల వ్యవసాయ అధికారి సౌమ్యశృతి, పీఏసీఎస్ సీఈఓ నిమ్మల ఆంజనేయులు వచ్చి రైతులకు యూరియా అందించేందుకు రశీదులు ఇచ్చారు. ఈ క్రమంలో రశీదులు పొందేందుకు రైతులు ఎగబడడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. పోలీసులు అక్కడికి చేరుకుని రైతులను క్యూ లైన్‌లో నిల్చోబెట్టారు. లైన్‌లో ఉన్న రైతులకు ఒక్కొక్కరికి రెండు బస్తాల చొప్పున యూరియా బిల్ రశీదులు అందించారు. 222 మంది రైతులకు యూరియా రశీదులు అందాయి. మరో 150 మంది రైతులకు రశీదులు అందకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు. సాయంత్రం 20 టన్నుల యూరియా (444బస్తాలు) రావడంతో రశీదులు పొందిన రైతులకు యూరియా సరఫరా చేశారు.



నల్లగొండ టూటౌన్ : రాస్తారోకో చేస్తున్న పిల్లి రామరాజు, రైతులు

సరిపడా యూరియా సరఫరా చేయాలి

రామగిరి(నల్లగొండ): రైతులకు సరిపడా యూరియా వెంటనే సరఫరా చేయాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని యూరియా దుకాణాల వద్ద పరిస్థితులను ఆయన పరిశీలించి మాట్లాడారు.

గణేశ్ నవరాత్రి వేడుకలు



నల్లగొండ: పూజలో పాల్గొన్న ఎస్పీ శరత్‌చంద్రపవార్



చిట్యాల : యువశక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద పూజలో పాల్గొన్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



నార్కట్‌పల్లి: పూజలో పాల్గొన్న ఎస్‌ఐ క్రాంతికుమార్



నకిరేకల్ : శివాలయంలో గణపతి విగ్రహం వద్ద పూజలు చేస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్

సమస్యలు పరిష్కరించాలి



మర్రిగూడ : వినతి పత్రం అందిస్తున్న నాయకులు

మర్రిగూడ : మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మర్రిగూడ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం నాయకులు ధర్నా చేపట్టారు. అనంతరం డీటీ నిర్మలాదేవికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య కొట్టం యాదయ్య, సల్వోజు రామలింగాచారి, ఏరుకొండ రాఘవేంద్ర, సిరసవాడ ఎల్లయ్య, కొత్త వెంకటయ్య, నరసింహ, మైసయ్య పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని..

నకిరేకల్ : పట్టణంలోని పలు కాలనీల్లో ఇళ్ల మీద ప్రమాదకరంగా ఉన్న 11 కేవీ విద్యుత్ తీగలను వెంటనే తొలగించాలని కోరుతూ సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో విద్యుత్ ఏడీఏ సురేష్‌కుమార్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, పట్టణ కార్యదర్శి వంటిపాక వెంకటేశ్వర్లు, నాయకులు గుడుగుంట్ల బుచ్చిరాములుగౌడ్, చెన్నబోయిన నాగమణి, వంటిపాక కృష్ణ, ఏర్పుల తాజేశ్వర్, గురుజ స్వరూప, పన్నాల శశికళ, వంటిపాక జమదగ్ని, పర్వతం ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చండూరు : మండలంలోని 39 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను చండూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ చంద్రశేఖర్‌తో కలిసి చండూరు మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పోలు వెంకట్‌రెడ్డి, డైరెక్టర్లు నలపరాజు రామలింగయ్య, తలారి నర్సింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, కోడి శ్రీనివాసులు పాల్గొన్నారు.




చెక్కులు పంపిణీ చేస్తున్న దోటి నారాయణ

విత్తనాలు చల్లిన పర్యావరణ ప్రేమికులు

నకిరేకల్ : పట్టణంలోని లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొన్ని నెలలుగా క్యాసియో, ఫెస్టిలా, గుల్మోర, అల్ల నేరుడు, మామిడి, కానుగ, వేప, సీతాఫలం, సమోటా తదితర విత్తనాలు సుమారు 10 వేల వరకు సేకరించారు. బుధవారం నకిరేకల్, శాలిగౌరారం, కేతేపల్లి మండలాల్లో గుట్టల వెంబడి చెట్లు తక్కువగా ఉన్న ఖాళీ ప్రదేశాల్లో ఆ విత్తనాలను చల్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా విత్తనాలు సేకరించి విత్తనాలు చల్లామని తెలిపారు. ఈ కార్యక్రమలో పర్యావరణ ప్రేమికులు బ్రహ్మాదేవర నరేష్, కర్నాటి నరేష్, గుండు విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

పర్సు అప్పగింత



వేణుకుమార్‌కు ధనలక్ష్మి ద్వారా పర్సు ఇప్పిస్తున్న పోలీసులు

నల్లగొండ: నల్లగొండ పట్టణంలోని 48వ వార్డుకు చెందిన ఆశా వర్కర్ ధనలక్ష్మికి రోడ్డుపై పర్సు దొరకడంతో టూ టౌన్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు ఆ పర్సును తిప్పర్తి మండలం సిలార్ మియాగూడెం గ్రామానికి చెందిన చెదురుపల్లి వేణుకుమార్‌ది గుర్తించి బుధవారం అప్పగించారు. ఈ సందర్భంగా ధనలక్ష్మిని సీఐ రాఘువులు, ఎస్‌ఐ సైదులు అభినందించారు.

ట్యాక్స్ ఎత్తివేయడం సరికాదు

మునుగోడు: ఇతర దేశాల నుంచి వచ్చే పత్తి దిగుమతి సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఎత్తివేయడం సబబు కాదని రైతు సంఘం జిల్లా కార్యదర్శి గుర్జ రామచంద్రం అన్నారు. పత్తి దిగుమతి పట్ల కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ బుధవారం రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విదేశీ పత్తి దిగుమతికి ఉచితంగా అనుమతి ఇస్తే భారత దేశ రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, రైతు సంఘం నాయకులు బండమీది యాదయ్య, బి.లాలు, దుబ్బ వెంకన్న, కురుమర్తి ముత్తయ్య, రాంబాబు, సత్తిరెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నూతన కార్యవర్గం ఎన్నిక

గట్టుప్పల్ : గట్టుప్పల్ పట్టణ కాంగ్రెస్ కమిటీని బుధవారం మండల కేంద్రంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దండు యాదగిరిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా సామల యాదయ్య రెండోసారి ఎన్నికయ్యారు, ప్రధాన కార్యదర్శిగా పగిళ్ల యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా భీమగాని మల్లేశం, ఉపాధ్యక్షులుగా బండారు అంజయ్య, నలవెల్లి కృష్ణయ్య, పెసరకాయల నర్సిరెడ్డితోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం..

నాంపల్లి: భవన నిర్మాణ కార్మిక సంఘం నాంపల్లి మండల నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రేవల్లి యాదయ్య, ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా బూడిద యాదగిరి, కొత్త గొల్ల వెంకటయ్య, సహాయ కార్యదర్శులుగా పదాసు యాదయ్య, కొమ్ము కొండలు, కోశాధికారిగా కామనబోయిన ఈశ్వరయ్య, కమిటీ సభ్యులుగా దోటి నరసింహ, గడ్డం వెంకటేశ్వర్లు, జిలకర యాదయ్య ,ఎడ్ల దశరథలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పాల్గొన్నారు.

వార్డెన్ల కమిటీ ..

చండూరు : వసతి గృహ సంక్షేమ శాఖ అధికారుల చండూరు రెవెన్యూ డివిజన్ స్థాయి నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎం.వెంకన్న, కార్యదర్శిగా సతీష్‌రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా అర్.అక్షిత, జాయింట్ సెక్రటరీగా జయరాంలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు చండూరు ఆర్డీఓ శ్రీదేవిని మర్యాదపూర్వకంగా కలిశారు.

విద్యార్థులకు అవగాహన

కనగల్: కనగల్ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థులకు బుధవారం హెచ్‌ఎం సృజనకుమారి ఆధ్వర్యంలో బ్లడ్ గ్రూపులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ ల్యాబ్ టెక్నీషియన్ మహ్మద్ సుబూర్, ఉపాధ్యాయులు ఆరూరి జానయ్య, శ్రీరాములు, కుంభం నర్సిరెడ్డి, కరుణాకర్, కవిత, వకులారాణి పాల్గొన్నారు.

సురవరం సంతాప సభ

నాంపల్లి: సురవరం సుధాకర్‌రెడ్డి ఆశయాల సాధన కోసం పోరాడాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళికృష్ణ అన్నారు. బుధవారం నాంపల్లి మండల కేంద్రంలోని ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో సుధాకర్‌రెడ్డి సంతాప సభలో ఆయన మాట్లాడారు.

దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలి

శాలిగౌరారం : శాలిగౌరారంలో వైన్స్ షాపులో పనిచేస్తున్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన బట్ట సైదులు, సాయికుమార్‌లపై దాడికి పాల్పడిన బీజేపీ మండల అధ్యక్షుడు తోట వినోద్‌ను అరెస్టు చేయాలని ఎంఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ కోరారు. శాలిగౌరారంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దాడి చేసిన తోట వినోద్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి అరెస్టు చేయాలని కోరారు. బీజేపీ మండల అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని కోరారు. కార్యక్రమంలో మాచర్ల సుదర్శన్, బట్ట శ్రీను, కమలాకర్, గూని వెంకటయ్య, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

మహాసభ కరపత్రం ఆవిష్కరణ

నల్లగొండ టౌన్: ఈ నెల 20న నిర్వహించనున్న భవన నిర్మాణ కార్మికుల జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పోలే సత్యనారాయణ కోరారు, బుధవారం నల్లగొండలోని అన్నెపర్తి గ్రామ కమిటీ సీఐటీయూ ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.

విద్యార్థులకు సెమినార్

చండూరు : క్వాంటం యుగం ప్రారంభం-ప్రయోజనాలు-సమస్యలు అనే అంశంపై బుధవారం చండూరు జిల్లా పరిషత్ పాఠశాలలో మండలంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాల విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ స్థానాలు బోడంగిపర్తి జిల్లా పరిషత్ పాఠశాలకు, తృతీయ స్థానంలో పుల్లెంల జిల్లా పరిషత్ పాఠశాల నిలిచింది. ఈ నెల 9న జరిగే జిల్లా స్థాయి సెమినార్‌కు ప్రథమ స్థానంలో నిలిచిన వారిని పంపుతున్నట్లు ఎంఈఓ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమానికి విరాళం

మర్రిగూడ : గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఖుదాబాక్షపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద బుధవారం అంబేద్కర్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి మాజీ ఎంపీపీ అనంతరాజుగౌడ్ రూ.10,116 విరాళాన్ని సిరిగోని నర్సింహముదిరాజ్ ద్వారా అందించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు దండెం వెంకన్న, సిరిపంగి రాజు, మేతరి వికాస్, పోలే మహేష్, ఇస్కిల్ల కిరణ్, సిరిపంగి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.